నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం • మన పత్రిక TM
BETA

http://epaper.namasthetelangaana.com/c/17675343

http://epaper.namasthetelangaana.com/1139786/Rangareddy/18-march-2017#page/33/1

# సంగీతానికి అనుగుణంగా భావోద్వేగాల మార్పు





పాల్గొన్న విద్యార్థులు, సింపోసియంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ పెట్రి టాయ్‌వైనెన్

**శేరిలింగంపల్లి :** సంగీతానికి అనుగుణంగా మనిషి భావోద్వేగాలు మారుతుంటాయని ఫిన్‌లాండ్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ జ్యవస్క్యాల ప్రొఫెసర్లు డాక్టర్ సువి సరికాలియో, పెట్రి టాయ్‌వైనెన్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ట్రిపుల్ ఐటీ), కోహ్లి సెంటర్ ఆన్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్ (కేసీఐఎస్) సంయుక్త అధ్వర్యంలో సారంగ్ హాల్‌లో 'మ్యూజిక్ అండ్ ది బ్రెయిన్' అంశంపై శుక్రవారం సింపోసియం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ సంగీతం మనిషి మెదడుపై ప్రభావం చూపుతూ కదలికలను మార్చుతుందన్నారు. సంగీతం సమస్యల నుంచి ఉపశమనం సైతం కల్పిస్తుందని పేర్కొన్నారు. మనిషి భావోద్వేగాలు, మానసిక స్థితులకు అనుగుణంగా ఆలోచన విధానాలను రేకెత్తిస్తుందని చెప్పారు.

సంగీతం వినడం హాబీగా మార్చుకున్నవారికి ప్రశాంతత, సంతృప్తి చేకూర్చుతుందన్నారు. మెదడు, జ్ఞానేంద్రియాల కదలికలు సంగీతానికి అనుగుణంగా మారుతుంటాయని తెలిపారు. దైనందిక జీవితంలో ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పిస్తుందని అన్నారు. ఫిన్‌లాండ్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ జ్యవస్క్యాల ప్రొఫెసర్ విన్నో అల్లూరితోపాటు పలువురు విద్యార్థులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

సాక్షి

http://epaper.sakshi.com/c/17675510

http://epaper.sakshi.com/1139311/Hyderabad-Constituencies/18-03-2017#page/37/1

# సంగీత సాధనతో ఏకాగ్రత

**రాయదుర్గం:** సంగీత సాధన ద్వారా మనిషిలో ఏకాగ్రత పెరుగుతుందని ఫిన్‌ల్యాండ్‌లోని జైవాస్కైలా యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ సువీసారికల్లియో పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ సారంగ హాల్‌లో శుక్రవారం కోహ్లీ సెంటర్ ఆన్ ఇంటలీజెంట్ సిస్టమ్స్, ట్రిపుల్‌ఐటీ, కాగ్నిటివ్ సైన్స్ ల్యాబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో 'మ్యూజిక్ అండ్ ది బ్రెయిన్' అనే అంశంపై ఒక రోజు సింపోజియంను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సువీసారికల్లియో మాట్లాడుతూ మానవ భావోద్వేగాలతో సంగీతానికి అవినాబావ సంబంధం ఉంటుందన్నారు.

ప్రస్తుత సమాజంలో ప్రశాంతత, కోపం, ఆనందం, ఇతర సమయాలకు అనుగుణంగా మ్యూజిక్ ఉంటుందన్నారు. కొన్ని రోగాలను కూడా సంగీతం వినడం ద్వారా తగ్గించుకోవడానికి ఆస్కారం ఉంటుందని పరిశోధనల ద్వారా తేలిందన్నారు. మానవుని మెదడుకు సంగీతంతో అనుసంధానం చేస్తే ఒక్కో వ్యక్తి ఒక్కో రకంగా స్పందిస్తాడన్నారు.

అనంతరం సంగీతం, నాడి సంబంధం అనే అంశంపై ఫిన్‌ల్యాండ్‌లోని జైవాస్కైలా యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ వినూ అల్లూరి, మ్యూజిక్ ఇన్ఫర్మేషన్ రిట్రీవల్ మెథడ్స్ అండ్ టూల్స్ అనే అంశంపై ప్రొఫెసర్ పెట్రీ టైవియానెన్ అవగాహన కల్పించారు. ట్రిపుల్‌ఐటీ, కెసిఐఎస్ సంస్థల గురించి ట్రిపుల్‌ఐటీ ఆర్ అండ్ డీ డీన్ ప్రొఫెసర్ వాసుదేవవర్మ, కాగ్నిటివ్ సైన్స్ ల్యాబ్స్ ప్రతినిధి బాపిరాజు వివరించారు.

ఆంధ్రజ్యోతి

http://epaper.andhrajyothy.com/c/17675612

http://epaper.andhrajyothy.com/1139707/Hyderabad-City/18.03.2017#page/56/1i

## సంగీత సాధనతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది

**రాయదుర్గం:**సంగీతానికి మానవ శరీరం స్పందించడంతో మానవులు అనేక అంశాల్లో సంగీతానికి శాస్త్రీయంగా అనుసంధానమై ఉంటారని ఫిన్‌లాండ్ దేశానికి చెందిన యూనివర్సిటీ ఆఫ్ లివస్క్యైత డాక్టర్ సువిసర్క్క లియో అన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలో 'మ్యూజిక్ అండ్ ది బ్రెయిన్'పై శుక్రవారం సింపోజియం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదడులోని నాడీకణజాలం సంగీత ధ్వనులకు లయబద్ధంగా స్పందిస్తుందన్నారు. ఈ విషయం శాస్త్రీయంగా అనేక పరిశోధనల్లోరుజువైందన్నారు. ఫిన్‌లాండ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పెరిట్టై వియాన్‌మిన్ డా. వినుఅల్లూరి ప్రసంగించారు.

ఆంధ్రజ్యోతి Sat, 18 March 2017
epaper.andhrajyothy.com//c/17675612